| చిహ్నం<br>(బీమా సంస్థ పేరు) | | చిహ్నం<br>(బ్యాంకు పేరు) |
|---|---|---|

# ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకం

## అంగీకార మరియు ప్రకటన పత్రం

(నమోదుకు అనుమతించబడిన కాలవ్యవధిలో పథకంలో సభ్యులుగా చేరువారు పూర్తి చేయవలెను)
(కార్యాలయములో వినియోగము కొరకు)

| ఏజెంటు / బ్యాంకు మిత్ర (బిసి) పేరు | | ఏజెంటు / బిసి కోడ్ నెంబరు | |
|---|---|---|---|
| ఏజెంటు / బ్యాంకుమిత్ర యొక్క బ్యాంకు ఖాతా వివరములు | | | |
| ఏజెంటు / బ్యాంకుమిత్ర సంతకము | | | |

- మీ బ్యాంకు మాస్టర్ పాలసీ నం. ........................................................ (ముందుగా ప్రింటు చేయవలెను) ప్రకారం ........................................................(బీమా సంస్థ పేరు) బీమా సంస్థ వారి "ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన" పథకంలో చేరడానికి అంగీకరిస్తున్నాను.
- మీ బ్యాంకులో ఉన్న నా పొదుపుఖాతా నుంచి రూ.330/- (రూ॥ మూడు వందల ముప్పై మాత్రము) మరియు సేవాపన్ను ఉంటే దానితో కలిపి 'ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా' పథకంలో జీవిత బీమా కొరకు ప్రీమియంగా చెల్లించుటకు మీకు అధికారమిస్తున్నాను. తదుపరి భవిష్యత్తులో నేను వద్దని సూచించువరకు ప్రతి సంవత్సరం మే నెల 25 తరువాత జూన్ 1వ తేది లోపు రూ.330/- (రూపాయలు మూడువందల ముప్పై మాత్రము) మరియు సేవా పన్నుతో కలిపి (లేదా) పథకంలో కాలానుగుణంగా సవరించబడే ప్రీమియం మొత్తాన్ని, వెంటనే నాకు సమాచారమిస్తూ, బీమా రక్షణ పునరుద్దరణ కొరకు బీమా కంపెనీకి చెల్లించుటకు మీకు అధికారమిస్తున్నాను.
- ఈ పథకంలో ప్రీమియం చెల్లించమని ఏ ఇతరబ్యాంకును నేను కోరలేదు. నేను మరణిస్తే నాకు వర్తించే జీవిత బీమా రక్షణ రూ. 2,00,000/- వరకు మాత్రమే ఉంటుందని తెలుసుకున్నాను.
- ఈ పథకం యొక్క షరతులు చదివి, అర్థం చేసుకొని ఈ పథకంలో సభ్యత్వం కోరుచున్నాను.
- గ్రూపు బీమా పథకంలో నమోదు చేయుటకు కావలసిన ఈ క్రింద పొందుపరచిన నా యొక్క వివరాలను ........................................................................బీమా సంస్థ వారికి తెలియజేయుటకు బ్యాంకుకు అధికారమిస్తున్నాను.

**బ్యాంకు / కెవైసి ప్రకారం ఖాతాదారుని వివరాలు**

| ఖాతాదారుని పేరు (బ్యాంకు రికార్డు ప్రకారం) | | | |
|---|---|---|---|
| పొదుపు ఖాతా నెం. | | ఆధార్ నెంబరు ఉంటే | |
| ఈమెయిల్ ఐడి | | మొబైల్ నంబరు | |
| నామ నిర్దిష్ట వ్యక్తి (నామిని) పేరు, చిరునామా మరియు వారితో ఉన్న బంధుత్వము | | నామ నిర్దిష్ట వ్యక్తి (నామిని) మైనరయినచో సంరక్షకుని పేరు మరియు చిరునామా | |
| పుట్టిన తేది | | చిరునామా | |

పైన తెలియజేసిన వారిని ఈ పథకంలో నామ నిర్దిష్ట వ్యక్తిగా తెలియజేయుచున్నాను / నామ నిర్దిష్ట వ్యక్తి మైనరయినందున పైన తెలియజేసిన వారిని సంరక్షకునిగా నియమించమని కోరుచున్నాను.

పైన తెలిపిన విషయాలన్నీ వాస్తవమైనవని ప్రకటిస్తున్నాను, పై పథకంలో నా సభ్యత్వం నమోదు చేయుటకు ఈ వివరాలే ఆధారమని సమ్మతిస్తున్నాను. పైన తెలిపిన సమాచారం అబద్దమని రుజువయిన యెడల ఈ పథకంలో నా సభ్యత్వం రద్దవుతుందని అంగీకరిస్తున్నాను.

తేది

సంతకం
చిరునామ

సంతకము సరిచూసుకొనడమయినది
(బ్యాంకు అధికారి) (బ్యాంకు శాఖ పేరు, కోడ్ నంబరుతో రబ్బరు స్టాంపు)

## రశీదు మరియు బీమా ధ్రువపత్రం

ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకంలో భారతీయ జీవిత బీమా సంస్థ వారి మాస్టర్ పాలసీ నంబరు ............................................ ద్వారా చేరుటకు మా బ్యాంకులో ............................................................................................. ఆధార్ నంబరుతో (లభ్యమైతే) అనుసంధానించబడిన ............................................................ నెం. పొదుపుఖాతా కలిగిన శ్రీ / శ్రీమతి ............................................................................................ నుంచి "అంగీకార మరియు ప్రకటన పత్రం" మరియు సదరు ఖాతానుంచి 'ఆటో డెబిట్ అధీకృత పత్రం' తీసుకున్నాము. ఖాతాదారు అందించిన సమాచారం వాస్తవాల ఆధారంగా మరియు ప్రీమియం చెల్లింపు ననుసరించి పథకం నిబంధనలకు లోబడి బీమా రక్షణ వర్తిస్తుంది.

**సీల్ మరియు అధీకృత బ్యాంకు అధికారి సంతకం**

---

# ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకం

## పథకం నియమాలు

### విభాగం 1

**1. నిర్వచనాలు:**

ఈ నిబంధనలో సందర్భానికి సరితూగని సందర్భాలలో మినహా ఇతరత్రా ఈ క్రింది పదాలు ఈ క్రింద తెల్పిన అర్థంలో వాడబడినవి.

- మాస్టర్ పాలసీ హోల్డర్......................................బ్యాంక్ అయి ఉంటుంది. (లేదా) బ్యాంకింగ్ కంపెనీల (ఎ&టీయు) చట్టం, 1970 పరిధిలో ఏర్పడిన కార్పొరేట్ సంస్థ అయి ఉంటుంది. "బ్యాంక్" అనగా......................................................బ్యాంక్.
- "కార్పొరేషన్" అంటే, 1956 జీవిత బీమా సంస్థ చట్టం, సెక్షన్ 3 పరిధిలో స్థాపించబడిన భారతీయ జీవిత బీమా సంస్థ.
- "పథకం" అంటే 'బ్యాంక్' పొదుపు ఖాతాదారుల కోసం రూపొందించిన 'ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన' అని అర్థం.
- "నిబంధనలు" అంటే దిగువ పొందుపరచిన పథక నియమనిబంధనలు మరియు కాలానుగుణంగా సవరించబడేవి.
- "సభ్యుడు" అంటే పథకంలో చేరి, నిబంధల ప్రకారం జీవిత బీమా ప్రయోజనం పొందిన లేదా పొందనున్న బ్యాంక్ పొదుపు ఖాతాదారు.
- "అమలు తేదీ" అంటే, పథకం ప్రారంభమయ్యే1 జూన్ 2015 తేదీ.
- "వార్షిక పునరుద్దరణ తేదీ" అంటే, ప్రస్తుత పథకానికి సంబంధించి 1 జూన్ 2016 తేదీ, మరియు ఆ తర్వాత ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ.
- "ప్రవేశ తేదీ" అంటే, 31-05-2015 వరకు నమోదైన సభ్యులకు సంబంధించి 01.06.2015 తేదీ. ఇతర సభ్యులకు సంబంధించి ప్రీమియం చెల్లించిన తేదీ.
- "ముగింపు (టెర్మినల్) తేదీ", అంటే, ప్రతి సభ్యునికి సంబంధించి 55 సంవత్సరముల వయసు నిండిన తరువాతి వార్షిక పునరుద్ధరణ తేదీ, లేదా బ్యాంక్‌లో తమ ఖాతా మూసి వేసిన లేదా ప్రీమియం చెల్లింపు నిలిపివేసిన తేదీ మూడింటిలో ఏది ముందు అయితే అది ముగింపు తేదీ అవుతుంది.
- "భీమా" అంటే సభ్యుని జీవితానికి నిర్దేశించిన భీమా హామీ
- "లబ్దిదారు" అంటే బ్యాంక్ రికార్డులలో సభ్యులు తమ నామినీగా నియమించిన వ్యక్తి, లేదా వ్యక్తులు.

2. పథకానికి సంబంధించిన అన్ని వ్యవహారాలలోను బ్యాంక్ సభ్యుల తరపున పనిచేస్తుంది. అలాగే ఒప్పందం ద్వారా బ్యాంక్ చేపట్టే అన్ని చర్యలకు, కార్పొరేషన్‌కు బ్యాంకు ఇచ్చే నోటీసులకు సభ్యులు అందరు కట్టుబడి ఉండవలెను.

3. **అర్హత:** (ప్రాతినిధ్య బ్యాంక్ ఖాతాదారులలో 18 సంవత్సరముల వయసు నిండిన వారి నుంచి 50 సంవత్సరముల వయసు (పుట్టిన రోజుకు సమీప వయసు) కల్గి, 'నమోదుకు అనుమతించిన కాల వ్యవధిలో' పథకంలో చేరేందుకు తమ సమ్మతిని తెలిపిన వారందరూ పథకంలో చేరేందుకు అర్హులు.

4. **ప్రవేశ వయస్సు:** పొదుపు ఖాతాదారు బ్యాంకుకు సమర్పించిన వయస్సు ధృవీకరణ పత్రం ఆధారంగా ప్రవేశ వయస్సును నిర్ణయిస్తారు.

5. **ఆరోగ్య సాక్ష్యాధారం:** అర్హులైన సభ్యులందరూ, కార్పొరేషన్ (భీమా సంస్థ) కోరిన విధంగా, పథకంలో చేరునపుడు మరియు నమోదు కాలం ముగిసిన పిదప పథకంలో చేరు సభ్యులైనను, పథకంలో చేరుటకు ఇచ్చే సమ్మతి మరియు వాంగ్మూల ప్రకటన పత్రంలో పొందుపరిచిన విధంగా సంతృప్తికరమైన ఆరోగ్య ధృవీకరణను బ్యాంక్‌కు సమర్పించవలెను.

6. **ప్రీమియం:** ప్రీమియంను సభ్యుల పొదుపు ఖాతా నుంచి మినహాయించుకుంటారు. పథకంలో చేరే సమయంతో సంబంధం లేకుండా అంటే తొలి సంవత్సరంలో నమోదు కాలంలో లేదా గడువు ముగిసిన తర్వాత ఎప్పుడైనా ప్రీమియం రూ.330/- అదనంగా సేవా పన్నుతో సహా (వర్తిస్తే) పునరుద్ధరణ ప్రీమియంను కాలనుగుణంగా వార్షిక పునరుద్ధరణ తేదీన నిర్ణయించబడిన విధంగా వసూలు చేస్తారు.

7. **హామీ:** బీమా చేసిన సభ్యుడు మరణించినచో సదరు సభ్యుని నామినీకి రూ. 2 లక్షలు చెల్లించేందుకు హామీ ఇస్తారు.

8. **ముగింపు తేది కంటే ముందే మరణిస్తే చేకూరే ప్రయోజనాలు:** ముగింపు తేదీకంటే ముందుగానే ఎవరైనా సభ్యుడు మరణించినచో బీమా చేసిన సొమ్ము మొత్తము, సదరు సభ్యుడు అంతవరకూ ప్రీమియం సకాలంలో సక్రమంగా చెల్లించి ఉన్నట్లయితే సభ్యుడు ప్రతిపాదించిన లబ్ధిదారునకు చెల్లించబడుతుంది.

9. **బీమా రద్దు:**

ఈ దిగువ పేర్కొన్న సందర్భాలలో సభ్యుల జీవిత బీమా రద్దవుతుంది. ఆ తర్వాత బీమా ప్రయోజనాలు ఏవీ సదరు సభ్యునికి చెల్లించబడవు.

- సభ్యుని వయస్సు వార్షిక పునరుద్ధరణ తేదికి 55 సంవత్సరముల (పుట్టిన రోజు సమీప వయస్సు) నిండినట్లయితే.
- బ్యాంక్ ఖాతా మూసి వేయడం లేదా బీమా పథకం ప్రీమియం చెల్లించుటకు అవసరమైన సొమ్ము ఖాతాలో లేక పోవడం.

10. **ప్రమాద రక్షణ తొలిగింపు :** నిర్ణీత తేదీన ప్రీమియం చెల్లింపుకు అవసరమైన మొత్తం బ్యాంక్ ఖాతాలో లేక పోవడం వంటి సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన బీమా సదుపామాన్ని పొడిగించిన గడువు (గ్రేస్ పిరియడ్) లోగా ప్రీమియం చెల్లించి ఆరోగ్య ధృవీకరణ పత్రము అందచేసిన యెడల బీమా సదుపాయము పునరుద్ధరిస్తారు.

11. **తనఖాకు వీలు లేని విధానం:** పథకం పరిధిలోని భీమా ప్రయోజనాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి.వీటిని అసైన్‌మెంట్ చేయుట, తనఖా పెట్టుట వగైరాలు చేయడానికి వీలులేదు.

12. **పథకం నిలిపి వేయుట లేదా సవరణలు:** ఎప్పుడైనా పథకాన్ని రద్దుచేయుటకు (లేదా) వార్షిక పునరుద్ధరణ తేదీన అందుకు సంబంధించిన నిబంధనలను ఒక నెల రోజుల ముందస్తు నోటీసు ఇచ్చి సవరించే పూర్తి హక్కులు బ్యాంక్ లేదా కార్పొరేషన్‌కు ఉంటాయి. కార్పొరేషన్ మరియు బ్యాంక్ మధ్య పరస్పర ఒప్పందంతో పథకం నియమ నిబంధనలను మార్చవచ్చు.

13. **న్యాయ పరిధి:**

బీమా పథకం పరిధిలోని బీమా హామీలన్నీ భారతీయ ఒప్పందాలు. జీవిత భీమా చట్టం, 1956, సవరించబడిన భారతీయ భీమా చట్టం, 1938, ఆదాయ పన్ను చట్టం 1961 (లేదా) కాలానుగుణంగా చేసిన ఎదైనా చట్టంతో సహా భారతీయ చట్టాలకు లోబడే ఒప్పందాలు ఉంటాయి. ఎవరైనా సభ్యుడు చనిపోయినప్పుడు చెల్లించే ప్రయోజనాలన్నీ భారతీయ రూపాయలలోనే చెల్లించబడతాయి.

14. **అవగాహనా ఒప్పందం:**

పథకం పరిధిలోని అన్ని భీమా సదుపాయాలను పొందుపరుస్తూ కార్పొరేషన్, బ్యాంక్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంటుంది.

15. **గ్రేస్ పీరియడ్ (పొడిగించిన గడువు):** కార్పొరేషన్ నిర్దేశించిన ప్రత్యేక కార్యాలయంలో ప్రీమియం చెల్లించేందుకు, ప్రీమియం చెల్లింపు గడువు తేది నుంచి 30 రోజుల పాటు పొడిగించిన గడువు ఉంటుంది. ఈ కాలంలో సభ్యుడు చనిపోయినచో 7వ నిబంధనలో నిర్దేశించిన విధంగా ప్రీమియం అందిన తర్వాతనే బీమా ప్రయోజనం చెల్లిస్తారు.

16. **లబ్ధిదారుని నియామకం:** ప్రతి సభ్యుడు లేదా సభ్యురాలు భార్య లేదా భర్తను ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్ల / పిల్లలను, తమపై ఆధారపడిన వారిని, లబ్ధిదారులుగా నియమించవలెను. కాలానుగుణంగా సవరించిబడిన 1938 బీమా చట్టం 39వ సెక్షన్ ప్రకారం నామినీని నియమించవలెను. లబ్దిదారు మైనర్ అయినచో బీమా ప్రయోజనాలను అందుకునే నియమత వ్యక్తి పేరును సభ్యుడు తప్పక పేర్కొనవలెను. నామినేషన్‌కు సంబందించిన రికార్డులను, సభ్యుల రిజిస్టర్‌లో బ్యాంకు నిర్వహిస్తుంది. సభ్యుడు మృతి చెందినచో ఆ రికార్డుల ప్రకారం సభ్యుడు నామినేట్ చేసిన వ్యక్తికే బీమా ప్రయోజనాలను అందిస్తారు.

17. **సమర్పణ (సరెండర్) విలువ / ఫల ప్రయోజనం:**

ఈ పథకం పరిధిలో సమర్పణ (సరెండర్) విలువ లేదా ఫల ప్రయోజనం ఉండవు.

18. **క్లెయిమ్ పరిష్కారం:**

మరణ సమాచారం తెలియగానే, సదరు ఖాతా గల బ్యాంక్ శాఖ క్లెయిమ్ ఫారం (అనుబంధం 7), మరణ ధృవీకరణ పత్రం, విడుదల ఫారం (అనుబంధం 8), ప్రతిపాదిత లబ్దిదారుని నుంచి బీమా సర్టిఫికేట్ మొదలగు వాటిని, సదరు ఖాతాను నిర్వహిస్తోన్న ఎల్ఐసీ శాఖ నుంచి క్లెయిమ్ పరిష్కారానికి సంబంధించిన నియమిత బ్యాంక్ శాఖకు పంపిస్తుంది. క్లెయిమ్ అందిన తర్వాత క్లెయిమ్ మొత్తం నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేసి ఆ విషయాన్ని నియమిత బ్యాంక్ శాఖకు తెలియజేస్తారు (అనుబంధం 9). ఏదేని ఇతర వివరాలు కోరబడిననూ లేదా క్లెయిమ్ తిరస్కరించబడిననూ సదరు విషయం నియమిత బ్యాంక్ శాఖకు తెలియజేయబడుతుంది.

19. **ప్రీమియం రేట్లు మరియు బీమా నిబంధనలు:** ప్రీమియం రేట్లు మరియు బీమా నిబంధనలు బ్యాంక్ మరియు పథకము నిర్వహించుటకు సిద్ధమయ్యే బీమా సంస్థ మధ్య కుదుర్చుకునే ఒప్పందానికి లోబడి ఉంటాయి. బీమా రక్షణ కల్పించుటకు నిబంధనలు మరియు ప్రీమియం రేట్లను బ్యాంక్‌కు మూడునెలల ముందు నోటీసు ఇచ్చి కాలానుగుణంగా బీమా సంస్థ ఏదేని వార్షిక పునరుద్ధరణ తేదీన సవరించవచ్చును.